మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 15 అక్టోబరు 2024 పేజీలు 8

# వసూల్ చెయ్.. రాజా వసూల్..



- ఒక్కో సిలిండర్ పై రూ .25 అదనంగా వసుల్
- అమాయకులను దోచేస్తున్న రోషన్ హెచ్. పి .గ్యాస్ ఏజెన్సీ
- ఒక్క సిలిండర్ రూ 900 కు లబ్ధిదారులకు అందజేత
- నిద్రపోతున్న సివిల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు
- సమాచారం అడుగుతే మీరు ఎవరంటూ ప్రశ్నిస్తున్న అధికారులు
- కళ్ళముందే దోపిడి జరుగుతున్న పట్టించుకోని వైనం
- అలంపూర్లో మినీ పాయింట్ ఏర్పాటు చేయని గ్యాస్ ఏజెన్సీ

**అలంపూర్ మేజర్‌న్యూస్:** దాచుకో దోచు కో ప్రజల నుంచి అక్రమంగా దోచేసిన సొమ్మును దాచేసుకుని ప్రజలను మోసం చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వ అధికారులు నిద్రమత్తులో నిద్రపోతున్నా రని ప్రభుత్వం పేద ప్రజల కొరకు గ్యాస్ అనే సబ్సిడీ రూపంలో తక్కువ ధరకు అందించాలని గ్యాస్ ను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు సంబంధింత గ్యాస్ ఏజెన్సీ వారిపై నిఘా ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాకుండా ఎక్కువ ధరలకు అమ్ముతూ వాటిపై చర్యలు తీసుకోవాలని లక్షల రూపాయలను ప్రభుత్వ అధికారులకు జీతాలు ఇచ్చి ప్రభుత్వంపై చెడ్డపేరు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై పెట్టిన కూడా అధికారులు ప్రజలకు చేయాల్సిన సేవను గ్యాస్ ఏజెన్సీలు తీసుకున్న వారికి మామూలు మత్తులో ఉండి ప్రజల నుండి ఒక్కొక్క సిలిండర్పై అదనంగా వసూలు చేస్తున్న వైనమును అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా తెలిసి తెలియనట్లు నిద్రమత్తులో ఉండి ప్రజలకు ప్రభుత్వాలపై నమ్మకం లేని రీతిలో ప్రభుత్వ అధికారులే చేస్తున్నారని ఆరోపణలు దండిగా వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వాలు నిర్ణయించిన ఒక్కొక్క సిలిండర్ ధరపై అదనంగా 25 రూపాయలను రోషన్ హెచ్. పి .గ్యాస్ ఏజెన్సీ వారు వాహనానికి డీజిల్ రూపంలో వసూలు చేస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అలంపూర్ ఒక నియోజకవర్గ కేంద్రం ప్రభుత్వం నుండి అలంపూర్ లో గ్యాస్ పాయింట్ ఏర్పాటు చేయాలని అల్లంపూర్ కు మంజూరు కావడంతో ఆలంపూర్ లో గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు చేయకుండా ఆలంపూర్ చౌరస్తాలో గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు చేసి ఆలంపూర్ పట్టణ ప్రజలకు గ్రామాలకు గ్యాస్ ఏజెన్సీ చాలా అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు విలువెత్తుతు న్నాయి. అలంపూర్ లోనే గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిసి ఉన్న ఇట్టి విషయాన్ని ఆలంపూర్ ప్రజలు అనేకసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసిన ఏమాత్రం పట్టించుకోకపోవడంతో అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు. ఏ అలంపూర్ నియోజకవర్గ కేంద్రంలోని రోషన్ గ్యాస్ ఏజెన్సీ ఒక్కొక్క సిలిండర్ పై అదనంగా వసూలు చేస్తున్న వై నాని ఓసారి పరిశీలిద్దాం.

- ఒక్కో సిలిండర్ పై రూ .25 అదనంగా వసూలు: అలంపూర్ చౌరస్తా నుండి అలంపూర్ కు రోషన్ గ్యాస్ ఏజెన్సీ వారు తమ వాహనాలలో అలంపూర్కు గ్యాస్ సిలిండర్‌లను

మిగతా 2లో

- **మీరు ఎవరు మీకు ఐడి కార్డు ఉందా..**

రోషన్ గ్యాస్ ఏజెన్సీ వారు ఒక్కొక్క సిలిండర్ పై అదనంగా 25 రూపాయలు వసూలు చేస్తున్నారని సూర్య పత్రిక విలేకరి వివరణ కోరగా మీరు ఎవరు మీకు ఐడి కార్డు ఉందా నేను హైదరాబాదులో ఉన్నాను ఎంత ధర ఉన్నది తెలుసుకొని చెప్తాను అనే సమాచారం ఇవ్వడం జరిగింది. ఎవరితోనైనా ఫిర్యాదు చేయించండి మేము చూస్తాం అనే సమాధానం చెప్పారు.

**- డిఎస్‌సి ఓ స్వామి కుమార్**

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 30 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లకు అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ శాసన సభ్యులు,శాసన మండలి సభ్యులు,ఎం.పి.లు,మంత్రులు,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ,వి.ఐ.పి.ల నుండి వచ్చిన లేఖలకు సంబంధిత అధికారులు వెంటనే సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజా వాణి కార్యక్రమం, సి.ఎం.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు సమీక్షించారు. పెండింగ్‌లో నున్న దరఖాస్తులు ఆయాశాఖల అధికారులు సత్వరం పరిశీలించి అర్థవంతంగా రిప్లై అంద చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల అమలుకు గ్రామ స్థాయిలో,మున్సిపల్ వార్డ్ స్థాయిలో కమిటీలు ఏర్పాటుకు ప్రతిపాదనలు వెంటనే పంపాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ చైర్మన్ గా,స్వయం సహాయక మహిళా

మిగతా 2లో

# ఎల్‌ఆర్‌ఎస్ పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించిన కలెక్టర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లావ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో పెండింగ్ లో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సమీక్ష జరిపారు. ప్రభుత్వ నిబంధన ప్రకారమే ఎల్‌ఆర్‌ఎస్ ( లే అవుట్ రెగులలైజేషన్ స్కీం) దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా ఎక్కువ పెండింగ్ లో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల వివరాలను పంచాయతీ కార్యదర్శులు అడిగి తెలుసుకున్నారు. డజన్ల సంఖ్యలో దరఖాస్తులు ఎందుకు పెండింగ్ లో ఉన్నాయని ప్రశ్నించారు. వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రెగ్యులరైజేషన్ దరఖాస్తును యాప్ ద్వారా పరిష్కరించే అంశంపై అధికారులతో చర్చించారు. రెగ్యులరైజేషన్ కోసం యాప్ లో ఉన్న ఎంపికలను ఒక్కొక్కటిగా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆమె సూచించారు. ఎంపీఓలు పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకుని రెగ్యులరైజేషన్ దరఖాస్తులకు పరిష్కారం చూపాలని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిలిపి వేయాలని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, ఎంపిడిఓ పావని, ఎంపివోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి భీమా యోజన అమలు పై బ్యాంకర్ల నిర్లక్ష్యం



- కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భీమా పాలసీల పై ప్రజలకు అవగాహన కల్పించి భీమా చేయించండి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అధికారులు, బ్యాంకర్లు పకడ్బందీగా అమలు చేస్తేనే ప్రజలకు లబ్ధి చేకూరుతుంది
- వనపర్తి జిల్లా దిశ చైర్ పర్సన్ డా. మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** పేదల అభ్యున్నతి, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో బిల్లు పెట్టీ అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, ప్రధాన మంత్రి సురక్ష యోజన, ఆటల్ భీమా యోజన వంటి ముఖ్యమైన పథకాల పై ప్రజల్లో అవగాహన కల్పించకుండా లక్ష్యం సాధించడంలో బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వనపర్తి జిల్లా దిశ కమిటీ చైర్ పర్సన్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా మల్లు రవి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించగా డా. మల్లు రవి అధ్యక్షత వహించారు. ఈ సమీక్ష సందర్భంగా మొదటగా బ్యాంకర్ల ద్వారా నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలువాటి లక్ష్యసాధన పై సమీక్ష నిర్వహించారు. ఒక్కో బ్యాంకు కు నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన అంశాల పై లీడ్ బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ మేనేజర్‌లను వివరాలు అడిగారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి 430 కడితే 2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే ఒక లక్ష్య రూపాయలు, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే 2 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ వస్తుందన్నారు. అటల్ భీమా యోజన పెన్షన్ స్కీం కింద నెలకు రూ. 300/- చెల్లిస్తే 60 సంవత్సరాల తర్వాత నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఇంత ముఖ్యమైన భీమా పథకాలను ప్రజలకు చెరవేయడం లో బ్యాంకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో బ్యాంకు ఒక్కరూ, ఇద్దరు రెండంకెల సంఖ్యలో భీమా చేయించారని వాటిని రెన్యువల్ వచ్చేసరికి

మిగతా 2లో

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

సంఘాల నుండి ఇద్దరు మహిళలు,అభివృద్ధి పై ఆసక్తి కలిగి వున్న ముగ్గురు సభ్యులను గ్రామం నుండి నియమించాలని, ఇందులో ఒకరు ఎస్.సి., ఒకరు బి.సి.,లు ఉండాలని, పంచాయతీ కార్యదర్శి కన్వీనర్‌గా ప్రజా ప్రతినిధులతో సంప్రదించి వెంటనే ఏర్పాటు చేయాలని, వార్డ్ స్థాయిలో వార్డ్ కౌన్సిలర్ చైర్మన్‌గా, స్వయం సహాయక మహిళా సంఘాల నుండి ఇద్దరు మహిళలు, ముగ్గురు స్థానిక సభ్యులను ఇందులో ఒకరు ఎస్.సి., బి.సి.,లు ఉండాలని,వార్డ్ ఆఫీసర్ కన్వీనర్ గా కమిటీ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ప్రజా ప్రతినిధులు శాసన సభ్యులతో సంప్రదించి వెంటనే పంపాలని అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదం తో జిల్లా కలెక్టర్ కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండలంకు ఒకటి చొప్పున వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, తర్వాత మిగతా కొనుగోలు కేంద్రాలు వారం రోజుల్లో ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలు, అంగన్‌వాడిలు, కె.జి.బి.విలు, రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల్లో కూరగాయల మొక్కలు పెంపకం అవగాహన కలిగించేందుకు జిల్లాలోని 1412 పాఠశాలల్లో ఆకుకూరలు,కాయ గూరల విత్తనాల కిట్‌లను ఉద్యాన శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్ రావు, జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, డి.అర్.డి.ఓ నర్సింహులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎల్‌వోసి అందజేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి పట్టణానికి చెందిన మహమ్మద్ బూరానుద్దీన్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు నిరుపేద కుటుంబం కావడంతో మెరుగైన చికిత్స కోసం తమకు ఆర్థికపరమైన సహకారం అందించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి దృష్టికి తీసుకురాగా అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బాధితుడికి ప్రభుత్వం తరఫున రూ.2లక్షల 50 వేల విలువగల %ూుజ% ని మంజూరు చేయించారు. ఈ సందర్భంగా సోమవారం %ూుజ% ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు %వీణ% రహీం సమక్షంలో బాధితుడు బురానుద్దీన్ కు అందజేశారు. ఆర్థిక స్తోమత లేని తమ కుటుంబాన్ని ఆపదలో ఆదుకున్నందున కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వసూల్ చెయ్.. రాజా వసూల్..

(మొదటిపేజీ తరువాయి)




తీసుకువస్తే ఒక్కొక్క సిలిండర్ పై 25 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని సిలిండర్లు తీసుకునే లబ్ధిదారులు తీవ్రంగా ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ 875 రూపాయలు మాత్రమే సిలిండర్ను లబ్ధిదారులకు అందించాల్సి ఉండగా అమాయక అల్లంపూర్ ప్రజలపై అదనంగా 25 రూపాయల ఎక్కువగా వసూలు చేసి మొత్తం ఒక సిలిండర్ ధర 900 రూపాయలు వసూలు చేయడం జరుగుతుందని ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాక వాహనాల నుండి గ్యాస్ సిలిండర్లను కిందికి దింపే గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది కూడా లబ్ధిదారుల నుండి పది రూపాయల నుండి 20 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అదనంగా ఎందుకు వసూలు చేస్తున్నారని లబ్ధిదారులు గ్యాస్ ఏజెన్సీ సిబ్బందిని అడుగగా మాకేమి సంబంధం లేదు అని ఎదురు ప్రశ్న వేస్తున్నారని సమాచారం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆన్లైన్లో గ్యాస్ సిలిండలను బుక్ చేసుకున్న బుక్ చేసుకున్న ఓటీపీ వచ్చిన వ్యక్తులకే గ్యాస్ ఏజెన్సీ వారు ఇంటిదగ్గర డెలివరీ చేయాల్సి ఉండగా ఎలాంటి డెలివరీ చేయకుండా రోడ్డుపైనే వాహనాలను నిలిపి లబ్ధిదారులే అక్కడి నుండి తమ ఇంటికి మోసుకొని పోయే పరిస్థితి ఉందని లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. కొంతమంది అమాయక ప్రజలకు తమ సెల్లులకు ఓటీపీ వచ్చిన వారు చూసుకొని పరిస్థితులలో అట్టి సిలిండర్ను వేరే వారికి అమ్ముకునే పరిస్థితి నెలకొని ఉన్నదని మోసపోయిన లబ్ధిదారులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ సిబ్బందిపై అనేకసార్లు లబ్ధిదారులు గొడవలు జరిగిన అట్టి విషయాన్ని సంబంధిత అధికారులకు తెలిపిన పట్టించుకోకపోవడం అమాయక అల్లంపూర్ ప్రజలను మోసం చేస్తున్న ఏజెన్సీ పై చర్యలు తీసుకోకపోవడం చాలా విడ్డూరం అని అలంపూర్ ప్రజలు జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులపై మండిపడుతున్నారు. ఒక్కొక్క సిలిండర్ పై గ్యాస్ ఏజెన్సీ వారు 875 రూపాయలు మాత్రమే వసూలు చేసి గ్యాస్ లబ్ధిదారులకు అందించాలి కానీ అదనంగా రూ 25 నుండి 20 రూపాయలు ఎందుకు వసూలు చేస్తున్నారు అర్థం కావడం లేదని రోషన్ గ్యాస్ ఏజెన్సీ పై అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు.

- **అలంపూర్‌లో ఏర్పాటు చేయాల్సిన ఏజెన్సీని చౌరస్తాలో ఎందుకు చేశారు :** అలంపూర్ నియోజకవర్గ కేంద్రానికి మంజూరైన రోషన్ గ్యాస్ ఏజెన్సీ అలంపూర్లో ఏర్పాటు చేయాలి కానీ కొంతమంది అవినీతి అధికారుల నిర్లక్ష్యంతో ఆలంపూర్ లో ఏర్పాటు చేయకుండా అలంపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసే విధంగా సహాయ సహకారాలు అందించారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. అలంపూర్ నియోజకవర్గ కేంద్రమైన అలంపూర్లో రోషన్ హెచ్.పీ గ్యాస్ ఏర్పాటు చేయకపోయినా కనీసం అలంపూర్ కేంద్రంలోని కనీసం ఒక మినీ పాయింట్ ను కూడా ఏర్పాటు చేయకుండా ఆలంపూర్ ప్రజలకు గ్రామాల లో ఉండే ప్రజలకు గ్యాస్ ఏజెన్సీ వారు అధికారులు పెద్ద మోసం చేస్తున్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. ప్రతిరోజు అలంపూర్ చౌరస్తా నుండి రోషన్ గ్యాస్ ఏజెన్సీ వారు ఒక వాహనంలో దాదాపు 70 నుండి 100 సిలిండర్లను ఆలంపూర్ కు మరియు చుట్టుపక్కల గ్రామాలకు సరఫరా చేయడంతో అవి చాలీచాలక కొంతమంది ప్రజలకు సిలిండర్లు దొరకక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆన్లైన్లో సిలిండర్ను బుక్కు చేసుకున్న మాకు ఓటీపీ వచ్చిన అందడం లేదని వారిపై మండిపడుతూ సిబ్బందిపై అనేకసార్లు గొడవలకు దిగడం జరిగింది. రోషన్ హెచ్. పి. గ్యాస్ ఏజెన్సీ వారు అలంపూర్ ప్రజలకు గ్రామాల ప్రజలకు అనేక ఇబ్బందులకు గురవుతున్న సంబంధిత సివిల్ ఎన్ఫోర్స్మెంట్ జిల్లా అధికారులు నిద్రమత్తులో ఉండి తమకు నెల నెల అందే మామూళ్లకు అలవాటు పడుతున్నారని ఆరోపణలు ప్రజలు దండిగా చర్చించుకుంటున్నారు.
- **అధికారులకు ఫిర్యాదు చేస్తే మీరు ఎవరంటూ ఎదురు ప్రశ్నలు :** రోషన్ గ్యాస్ ఏజెన్సీ అదనంగా వసూలు చేస్తున్న వాటిపై జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు కొంతమంది లబ్ధిదారులు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చిన మీరు ఎవరంటే ఇక్కడి నుండి ఫోన్ చేస్తున్నారని మీకు ఏం కావాలి నేను వేరే ఊర్లో ఉన్నాను నేను ఇక్కడ లేను చూస్తాములే మేము వచ్చి పరిశీలిస్తాము అని సమాధానం చెబుతున్నారని ఆరోపణలు జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులపై అనేక సందర్భాల్లో వస్తున్నాయి. సంబంధిత గ్యాస్ లబ్ధిదారులే అదనంగా వసూలు చేస్తున్న వాటిపై సమాచారం ఇచ్చిన అదనంగా వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా వారిని కాపాడుకుంటూ లబ్ధిదారు లు సమాచారం ఇచ్చిన వారిపై ఎదురు ప్రశ్నల దాడులు చేస్తున్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. ప్రజలకు అండదండలుగా ఉండాల్సిన జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తమ మామూళ్లకు అలవాటు పడి చరవాణిలో సమాచారం ఇచ్చిన పట్టించుకోకపోవడం చాలా విడ్డూరమని జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తమ విధులను ప్రజల కొరకు చేస్తున్నారా లేక మామూలు ఇచ్చే వారి కోసం తమ విధులను నిర్వర్తిస్తున్నారా అని ప్రజలు వారిపై మండిపడుతున్నారు. గ్యాస్ ఏజెన్సీ వారు లబ్ధిదారులకు సిలిండర్ లను సక్రమంగా సరపర చేస్తున్నారా లేదా అనే కోణంలో జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నది కానీ సంబంధిత అధికారులే ఏజెన్సీలకు వత్తాసు పలుకుతూ ప్రజలకు అన్యాయం జరుగుతున్న పట్టించు కోకపోవడం చాలా విడ్డూరం అని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి.
- **రూ 900 వసూలు చేస్తున్నారు... రహమత్ మెకానిక్ :** ఆలంపూర్ ప్రజలకు రోషన్ హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ వారు ఒక్కొక్క సిలిండర్ను రూ 900 కు ఇస్తున్నారు. 875 రూపాయలకే ఇవ్వాలని అడుగగా ఇష్టం ఉంటే తీసుకో లేకపోతే లేదు అంటున్నారు లబ్ధిదారుల నుండి అదనంగా వసూలు చేస్తూ ఇంటి దగ్గర డెలివరీ చేయాల్సి ఉండగా రోడ్డుపైనే వాహనం ఆపి సిలిండర్ ఇస్తున్నారు. మాకు చాలా మోసం చేస్తున్నారు.



- **అధికారులు నిద్రమత్తులో ఉన్నారు...** ఒక్కొక్క సిలిండర్ను రోషన్ గ్యాస్ ఏజెన్సీ వారు 900 రూపాయలకు ఇవ్వడం జరుగుతుంది సిలిండర్ దింపడానికి అదనంగా సిబ్బంది 10 నుండి 20 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. మరియు అదనంగా ఒక సిలిండర్ పై 25 రూపాయలు వసూలు చేయడం జరుగుతుంది జిల్లా సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిద్రమత్తులో ఉన్నారు. కలెక్టర్ వీటిపై విచారణ జరిపి అలంపూర్ ప్రజలకు న్యాయం చేయాలి.

**– ధర్మరాజు రైతు కమిటీ సభ్యుడు**

- **ఫిర్యాదు చేసే కేసులు నమోదు చేస్తాం..** రోషన్ గ్యాస్ వారు అదనంగా 25 రూపాయలు వసూలు చేస్తున్నారని ఎవరైనా ఫిర్యాదు చేస్తే గ్యాస్ ఏజెన్సీ పై కేసులు నమోదు చేస్తాం. 25 రూపాయలు అదనంగా ఉసులు చేయకూడదు ప్రభుత్వం నిర్ణయించిన 875 రూపాయలకే ప్రతి సిలిండర్ను లబ్ధిదారులకు ఇంటి దగ్గరే డెలివరీ చేయాలి. అలా చేయకపోతే కఠిన చటలు ఉంటాయి.

**– ఎన్ఫోర్స్మెంట్ డీటీ బ్రహ్మయ్య**

# ప్రధానమంత్రి భీమా యోజన అమలు పై బ్యాంకర్ల నిర్లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

జీరో అయ్యిందని అన్నారు. ఇంత నిర్లక్ష్యం ఏమిటని బ్యాంకర్లను ప్రశ్నించారు. ముద్ర రుణాలు, టర్మ్ లోన్, ప్రయారిటీ సెక్టార్, నాన్ ప్రయారిటీ సెక్టార్ వారీగా ఇవ్వాల్సిన రుణాలు సైతం నిర్దేశించిన లక్ష్యాలు సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. పంట రుణాలు సైతం బ్యాంకర్లు లక్ష్యం మేరకు రైతులకు రుణాలు ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వచ్చే దిశ సమావేశం నాటికి ప్రజలకు అవగాహన కల్పించి లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు. రైతులకు లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సి సంక్షేమ శాఖ ద్వారా యువతకు, మహిళలకు స్వయం ఉపాధికి 80 శాతం సబ్సిడీ తో 2021-22లో మంజూరు అయిన రుణాలు ఇప్పటి వరకు గ్రౌండింగ్ కాకపోవడం పై చైర్‌పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 80 శాతం డబ్బులు ప్రభుత్వం ద్వారామంజూరు అయిబ్యాంకుల్లో డబ్బులు మూలుగుతున్న బ్యాంకులు ఇవ్వాల్సిన 20 శాతం ఇవ్వకుండా తాత్సారం చేయడం ఏంటని ప్రశ్నించారు. వారం రోజుల్లో సబ్సిడీ రుణాలు గ్రౌన్డింగ్ చేయాలని ఆదేశించారు. కొంతమంది బ్యాంక్‌మేనేజర్లు సమావేశానికి గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరు పై కలక్టర్‌కు సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు అమలు చేస్తున్న పథకాలను అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా అమలు చేస్తే ప్రజలకు ఫలాలు అందుతాయని సూచించారు.

- సమాజంలో కుల మత భేదభవాలు లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 28 సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలియజేశారు. అన్ని మతాలు కులాల విద్యార్థులు ఒకేచోట నాణ్యమైన






విద్యను అభ్యసించెందుకు ఒక్కోటి 25 ఎకరాల్లో సమీకృత గురుకుల పాటశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. వనపర్తి జిల్లాలోని ప్రస్తుతం ఉన్న అన్ని గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మేరకు మరుగుదొడ్లు, వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు ఇవ్వాలని, ఎంపీ నిధులు మంజూరు చేసి మరుగుదొడ్ల నిర్మాణాలు, మరమ్మతులు పూర్తి చేయిస్తామని సూచించారు. అనంతరం విద్యా, వైద్యం, గ్రామీణ అభివృద్ధి శాఖ, మిషన్ భగీరథ, పౌర సరఫరాల శాఖ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ పై సమీక్ష నిర్వహించారు. అన్ని గురుకుల పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేయించడానికి దిశ సభ్యులకు బాధ్యతలు అప్పగించారు. వనపర్తి జిల్లా నుండి మిల్లర్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన బియ్యం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బియ్యం ఇవ్వని మిల్లర్ల నుండి డబ్బులు వసూలు చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ పై సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో ఇళ్లపై నుండి వెళుతున్న విద్యుత్ తీగలు తొలగింపు, కొత్త ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ సబ్ స్టేషన్‌లో అవసరం పై పూర్తి నివేదిక ఇవ్వాలని విద్యుత్ శాఖ ఎస్. ఈ ను ఆదేశించారు. బి.ఎస్.ఎన్.ఎల్ శాఖ సమీక్ష సందర్భంగా జిల్లాలో సెల్ ఫోన్‌సిగ్నల్‌కు సమస్య రాకుండా కొత్త సెల్ టవర్ల కు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో దాదాపు అన్ని శాఖల పై సంక్షిప్త సమీక్ష నిర్వహించారు.అక్టోబర్ 22 న నాగర్ కర్నూలు జిల్లాలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ ఒకరోజు వర్క్‌షాప్ ఉంటుందని వనపర్తి జిల్లా సంబంధిత అధికారులు సైతం పాల్గొని వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సంక్షేమ శాఖల ద్వారా సబ్సిడీ రుణాల గ్రౌండింగ్ పై నివేదిక ఇవ్వాలని, అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, డి.సి.సి.బి. చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, మైనారిటీ బోర్డు చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, దిశ కమిటీ సభ్యులు కే. వీరయ్య, గంధం ఆంజనేయులు, చిన్నమ్మ థామస్, వెంకటేష్, శంకర్ నాయక్, ధనలక్ష్మి, డి.అర్డీఏ పి.డి. ఉమాదేవి, జిల్లా అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే , బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేత



**కోస్గి మేజర్ న్యూస్:** కొడంగల్ నియోజకవర్గంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రికి బీసీ సంక్షేమ సంఘము తాలూకా అధ్యక్షుడు మన్నె బస్వరాజ్ యాదవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కిసోమవారం వినతి పత్రం అందించినట్లు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గం లో అత్యధిక శాతం ఉన్న బీసీ ల సమస్యలు పరిష్కరించాలని ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిని కేటాయించి భవన నిర్మాణానికి 50 లక్షల రూపాయలు కేటాయించాలని ముఖ్యమంత్రి ని కోరారు. అదేవిధంగా కోస్గి పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో బాలికలకు ప్రభుత్వ వసతి గృహం లేనందున విద్యార్థినీలు ప్రైవేటు వసతి గృహాలలో డబ్బులు చెల్లించి ఉంటున్నారని వినతిపత్రం లో పేర్కొన్నారు. బాలుర వసతి గృహము ఉందని, బాలికలకు లేనందున వెంటనే బాలికలకు వసతి గృహము నిర్మించాలని ముఖ్యమంత్రి కి అందించిన వినతి పత్రంలో కోరారు.

## రోడ్డు ఇరువైపులా కంప చెట్లు తొలగింపు

### - నాగన్నగారి శ్రీనివాసరెడ్డి, నాగన్నగారి వివేకవర్ధన్ రెడ్డి



**నర్వ మేజర్‌న్యూస్:** నర్వ మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి వెళ్లే రహదారికి ఇరువైపులా కంపచెట్లు, ముళ్ళపొదల ఉండడం వలన చాలా రోజుల నుండి ప్రయాణికులు, ప్రమాదాలకు గురవుతూ, ఇబ్బందులకు పడుతున్నారు. ఈవిషయాన్ని తెలుసుకొని రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కంపచెట్లను జెసిబి తో తొలగించడం జరుగుతుంది. రోడ్డు ఇరువైపులా కంప చెట్లను తొలగించడం వలన గ్రామ ప్రజలు ఎంతో సంతోష వ్యక్తం చేశారు. ఇంకా గ్రామంలో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భట్టుమూర్తి, మాజీ సర్పంచులు, కుర్వరాములు, గౌస్ మియ్యా, కాంగ్రెస్ నాయకులు, నరసింహులు గౌడ్, కృష్ణమూర్తి, బొమ్మ రవీందర్ రెడ్డిగారు, రామస్వామి, సాకలి లక్ష్మన్న, అనిల్ కుమార్ రెడ్డి, జైపాల్ గౌడ్, కుర్వగోపాల్, భస్వరాజుగారు, లక్ష్మీకాంత్ రెడ్డి, నర్వ వెంకటన్న, పాల్గొన్నారు.

## క్రీడాకారులు నల్లమల్ల నుంచి రాష్ట్రస్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆకాంక్ష



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** అమ్రాబాద్ మండలం వంగరోనిపల్లి గ్రామంలోని దసరా పండగ సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది గత కొద్ది రోజులుగా నిర్వహించిన ఈ టోర్నమెంటును ఇవ్వాల ఆఖరి రోజున గెలుపొందిన జట్లకు పదరా జట్టుకు ప్రథమ బహుమతి,ద్వితీయ వగురోనిపల్లీ గ్రామాని కి.బహుమతులతో పాటు మనీ ప్రైస్ అందజేసిన అనంతరం క్రీడలలో యువకులు నల్లమల్ల నుంచి గ్రామస్థాయితో పాటు రాష్ట్రస్థాయికి యువకులు వివిధ టోర్నమెంట్లో పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని సూచించిన డిసిసి.అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ. జక్క పరమేశ్ బూరం సుల్తాన్ యాదవ్ జబ్బు మల్లేష్ యాదవ్ భీమయ్య నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజా ప్రతినిధులు,క్రీడాకారులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష : ఎస్సై మాధవరెడ్డి

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష, ఐదు వందల జరిమానా విధించినట్లు కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. సోమవారం ఎస్సై తెలిపిన వివరాలు మిడ్జిల్ మండలం తమలకుంట తండా కి చెందిన ఇస్లావత్ మల్లేష్ నాయక్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడగా కల్వకుర్తి కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు, న్యాయమూర్తి కావ్య మూడు రోజుల జైలు శిక్ష, 5వందల జరిమానా విధించడం జరిగిందని ఎస్సై మాధవరెడ్డి వెల్లడించారు, మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## బీసీ కుల సంఘాల పోరాటాల ఫలితమే తెలంగాణ సమగ్ర కుల గణన జీవో విడుదల

### - బీసీ కుల గణనను చేయడానికి ప్రభుత్వం జీవోను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన బీసీ సమాజ్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి సోమవారం ఎం.శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ,రాష్ట్ర ప్రభుత్వం కుల గణన విషయంలో గత నాలుగు నెలల క్రితం ఓటర్ల జాబితా ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి అని ఆలోచన వచ్చినప్పటి నుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాలలో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో సభలు, సమావేశాలు పెడుతూ సమగ్ర కుల గణన ను చేసిన తర్వాతనే స్థానిక సంస్థలకు వెళ్లాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటిస్తూ కుల గణన చేసిన తర్వాత 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్తామని ప్రకటించిన విషయాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జనాల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వం సమగ్ర కులగణన కు జీవోను విడుదల చేసేటట్లు చేయడంలో బీసీ సమాజ్ పాత్ర చాలా కీలకమని శ్రీనివాస సాగర్ అన్నారు. బిసి ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ చిరంజీవులు, కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ కుల గణన చేయాలని, 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని వాళ్ళు చేసిన ఎన్నో కార్యక్రమాలు, దీక్షలలో బీసీ సమాజ్ తరఫున పాల్గొన్నారు. పిసిసి అధ్యక్షుడు హోదాలో మహేష్ కుమార్ గౌడ్ బీసీ బిడ్డగా ఈరోజు సమగ్ర కుల గణన కు జీవో జారీచేయడం వెనక కృషి అపారమని, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచన విధానానికి రూపకల్పన చేసి, ఆయన హామీని నిలబెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర గణన జీవోను విడుదల చేయడం పట్ల బీసీ సమాజ్ హర్షం వ్యక్తం చేసింది. ప్రభుత్వం కుల గణన చేయడంలో బీసీలు చాలా అప్రమత్తంగా ఉండాలని, ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి అందులో పొందుపరిచేటట్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. వివిధ కుల సంఘ పెద్దలు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణనకు జీవోను తీసుకొచ్చి 60 రోజుల్లో రిపోర్టు ఇవ్వాలని తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పిసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, పద్మశాలి సంఘం జిల్లా ఆధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, జాండ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్ , బిసి జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, వేణు గౌడ్, సీనియర్ న్యాయవాది మద్దూరి కృష్ణ, పద్మశాలి సంఘం నాయకుడు సుకుమార్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, దేవరకద్ర నియోజకవర్గ బీసీ సమాజ్ కన్వీనర్ బి .శేఖర్, బీసీ సమాజ్ సభ్యులు తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోని ఖాళీలలో ఉపాధ్యాయులను నియమించాలి

### - జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రంను అందజేసిన - బీఆర్ఎస్వి జోగులాంబ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య




**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ మండలం విద్యాపరంగా చాలా వెనుకబడి ఉంది. మండలంలోని అన్ని ప్రభుత్వ పిఎస్, యుపిఎస్, ఎంపీహెచ్ఎస్, జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత చాలా తీవ్రంగా ఉండడం వలన విద్యార్థులు విద్యాకు నోచుకోవడం లేదు. ప్రస్తుతం ఉపాధ్యాయులు బదిలీ లో వెళ్ళిపోవడం వలన పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడం వలన విద్యార్థులకు విద్యాను అందించే పరిస్థితి లేదు. టీచర్లు సబ్జెక్టుల వారిగా మరియు ప్రైమర్ స్కూల్లో మొత్తం కలిపి 65 ఖాళీలు ఉన్నాయి అని తెలిపారు. కావున మొన్న డీఎస్సీలో నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయులను ఐజ మండలానికి కేటాయించడంలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి అన్ని ఖాళీలను పూర్తి చేయాలని అని అన్నారు. అదేవిధంగా ఖాళీలను మొత్తం ఓపెన్ లో చూపించి భర్తీ చేయాలి. దయచేసి ఎట్టి పరిస్థితుల్లో బ్లాక్‌లో ఉంచవద్దు అని తెలిపారు. ప్రధానంగా , వెంకటాపురం, గుడిదొడ్డి, సింధనూరు, తొత్తి నోనీ దొడ్డి, మరియు మేడికొండ కాంప్లెక్స్, ఉప్పల కాంప్లెక్స్, ఐజ కాంప్లెక్స్ పరిధిలో ఉపాధ్యాయుల కొరత చాలా తీవ్రంగా ఉంది. డీఎస్సీ 24 లో నియామకమైన ఉపాధ్యాయులతో ఖాళీలను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేసినారు. కిస్టాపురం, బైనపల్లి లాంటి ప్రైమరీ స్కూళ్లలో ఒక టీచర్ కూడా లేకపోవడం దురదృష్టకరం కావున ఇలాంటి స్కూళ్లలో పూర్తి టీచర్లను నియమించాలని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ డీఈఓకి చెప్పి పూర్తి టీచర్ల నియమించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారని పల్లయ తెలిపారు.

## పదో తరగతి పరీక్షల సమయం పెంచాలి

### - విద్యాశాఖ సంచాలకులు నర్సింహారెడ్డికి పీఆర్టీయూ తెలంగాణ ప్రాతినిధ్యం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** 10వ తరగతి పరీక్షలలో బయాలజీ మరియు భౌతిక శాస్త్రం పరీక్షల సమయాన్ని మరో 20 నిమిషాలు పెంచాలని సోమవారం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ నరసింహారెడ్డి కి పి ఆర్ టి యు తెలంగాణ పక్షాన ప్రాతినిధ్యం చేశారు. బయాలజీ మరియు భౌతిక శాస్త్రాలలో విద్యార్థులు చిత్రాలు వేయవలసి ఉన్నందున సమయం సరిపోవడంలేదని పలువురు విద్యార్థులు, విషయ నిపుణులు, ఉపాధ్యాయులు గుర్తించి సంఘం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయం పట్ల విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

**-మండల విద్యాధికారుల ప్రయాణభత్యాన్ని పెంచాలి పీఆర్టీయూ తెలంగాణ ప్రాతినిధ్యం :** ఒకే మండల విద్యాధికారికి నాలుగైదు మండలాల మొదలుకొని 12 మండలాల వరకు ఇన్చార్జిలు ఉండడం వల్ల పర్యవేక్షణ కొరవడి విద్యా వ్యవస్థ గాడి తప్పిన వేళ ప్రజా ప్రభుత్వంలోని రేవంత్ రెడ్డి పాలన లో ప్రతి మండలానికి ఒక మండల విద్యాధికారిని నియమించడం ఫలితంగా పర్యవేక్షణ గాడిలో పెట్టడం వల్ల నర్సింహారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాల క్రితం మండల విద్యాధికారులకు ఉన్న అతి తక్కువ ప్రయాణభత్యం ఉండటం వలన ఇబ్బందిగా ఉన్నదని పాఠశాల విద్యాసంచాలకులు నరసింహారెడ్డి దృష్టికి టిపిఆర్టియూ వ్యవస్థాపక అధ్యక్షుడు గాళ్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు భూపతి సింగ్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్యాంబాబు తీసుకొని వెళ్లారు. పాఠశాలల పర్యవేక్షణ చేయడంతో పాటు మండలాల్లో జరుగుతున్న పాఠశాలలకు సంబంధించి అభివృద్ధి పనులను పర్యవేక్షించడానికి మండల విద్యాధికారులు విస్తృతంగా పర్యటించాల్సి ఉన్నందున వారికి ఇస్తున్న ప్రయాణభత్యాన్ని నెలకు 10 వేల రూపాయలకు పెంచాల్సిందిగా ప్రాతినిధ్యం చేయడమైనది.

## జిల్లా సైక్లింగ్ నూతన అధ్యక్షునిగా తాన్ సింగ్ రాజ్ పురోహిత్



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి ,బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు మక్తల్ కు చెందిన ప్రముఖ బంగారు వ్యాపారవేత్త, తాన్ సింగ్ రాజ్ పురోహిత్ ను నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా నియమితులయ్యారని జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం సోమవారము విలేకరుల సమావేశంలో తెలిపారు. జిల్లా సైకిలింగ్ నూతన అధ్యక్షుడిగా నియమించబడ్డ తాను సింగ్ రాజ్ పురోహిత్ మాట్లాడుతూ... రాష్ట్ర సైక్లింగ్ సంఘం నన్ను అధ్యక్షుడిగా నియమించినందుకు ,వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ద్వారా క్రీడాకారులను తయారు చేస్తూ, వారికి మెరుగైన శిక్షణ ఇచ్చి రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు పంపుటకు మా సంఘం సభ్యుల సహకారంతో కృషి చేస్తానని, సైక్లింగ్ అసోసియేషన్ కు పూర్తి సహకారం అందిస్తానని తాన్ సింగ్ తెలిపారు. నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా నియమించబడ్డ తాన్ సింగ్ రాజ్ పురోహిత్ ను జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గోపాలం, ఉపాధ్యక్షుడు బి. శ్రీనివాసులు, కోశాధికారి బి. రూప, నిర్వహణ కార్యదర్శులు అమ్రేష్, దామోదర్, రమేష్ కుమార్ అభినందించారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
15 అక్టోబరు 2024

## మెడికల్ సీట్ సాదించిన అమరశ్రీ అభిజ్ఞాన్



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు నాగరాజు గురుకుల టీచర్ కళ్యాణిల కుమార్తె అమరశ్రీ అభిజ్ఞాన్ 'నీట్ 2024 ఆల్ ఇండియా లెవెల్ ఉమ్మడి ప్రవేశ పరీక్షలో 655మార్కులు ,స్టేట్ ర్యాంక్ 267 సాధించి ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా మెడికల్ కాలేజ్లో సీటును మొదటి రౌండ్‌లోనే సంపాదించుకుంది .భవిష్యత్తులో డాక్టర్ కావాలని తపనతో కష్టపడి లక్ష్యాన్ని చేదించినందుకు తల్లిదండ్రులు, పెద్దలు, స్నేహితులు అమరశ్రీని అభినందించారు. ఇదే సంవత్సరం ఇంటర్మీడియట్‌లో కూడా 991 మార్కులు సాధించి స్టేట్ 4వ ర్యాంక్ ని కైవసం చేసుకున్న అమరశ్రీని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మరియు పలు ఉపాధ్యాయ సంఘాలు సన్మానించి ప్రశంశించారు.

## పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలో నాగర్‌కర్నూల్ రోడ్డులో సోమవారం డాక్టర్ ఆవుల కళ్యాణ్ నూతనంగా అన్ని వసతులతో ఏర్పాటుచేసిన శ్రీనివాసఆసుపత్రిని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ కుటుంబ సభ్యులతోపాటు మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, బల్మూరు మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు కాషాన్నయాదవ్, మైసన్న, ఆస్పత్రి మేనేజ్మెంట్ సిబ్బంది నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతలు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ లోగల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఈనెల17న గురువారం రోజు ఉదయం 11గంటలకు సమూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తులచే నిర్వహిస్తున్నట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందదై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ శ్రీరమా సహిత వెంకట సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులందరికీ వారి పేరిట గోత్రనామాలు తో సంకల్పం చెప్పనున్నట్లు తెలిపారు.పౌర్ణమిరోజు ప్రత్యేకంగా వ్రతాలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలతో పాటు, రామాలయ అన్న ప్రసాద కమిటీ వారిచే మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న ప్రసాద వితరణ పాల్గొన్న భక్తులందరికీ చేయనున్నట్లు తెలిపారు.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కాగలరని కోరారు.వివరాలకు సెల్ 9440981253 లో సంప్రదించాలన్నారు.

## అమ్మవారి చీరలు వేలం పాట వేసిన శ్రీ రామ్ నగర్ యువజన సంఘం సభ్యులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని శ్రీరామ్ నగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మ వారి మండపం వద్ద శ్రీ దేవిని శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నవరాత్రులలో అమ్మవారికి కట్టించిన చీరల వేలం పాటలో కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు చీరల వేలంపాట ద్వారా 1,50,000 వేల రూపాయలు నగదు వచ్చిందని సంఘం సభ్యులు తెలిపారు. అమ్మవారికి వడి బియ్యం పక్వం చేసి అన్నదానం నిర్వహించారు అనంతరం వెయ్యి మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు కోట యాదగిరి, బిల్లకంట శేఖర్, ముల్గర బాలరాజ్, దత్తం యాదయ్య, వెంకటేష్ ,ఆవంచ శేఖర్, కిషోర్, వికాస్, కళ్యాణ్, సోను పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### - ప్రజావాణికి 43 ఫిర్యాదులు - జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ శాఖలకు చెందిన 43 ఫిర్యాదులు వచ్చాయని జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు తెలిపారు. జిల్లాకు చెందిన ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యల పరిష్కారానికి ఎంతో నమ్మకంతో ప్రజావాణికి వచ్చి తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో మనకు తెలియచెప్పుతారని అందుకు జిల్లాలో ఉన్న ప్రతి అధికారి స్పందించి వారి యొక్క సమస్యలను పరిష్కారమయ్యేటట్లు చూడాలని, ప్రజల యొక్క సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుల్లో ధరణి సమస్యలపై 20 ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు సంబంధించి 13 ఫిర్యాదులు, జిల్లా వ్యవసాయ శాఖకు సంబంధించి 3 ఫిర్యాదులు ,జిల్లా విద్యాశాఖకు సంబంధించి 2 ఫిర్యాదులు, ఏ డి ఎస్ ఎల్ ఆర్,ఎలక్ట్రిసిటీ, ఎల్ డి ఎం, డి డబ్ల్యు ఓ, ఐటీడీఏ శాఖలకు సంబంధించి ఒక్కొక్క ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ , వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిరునవ్వుతో ప్రజల మనస్సులు గెలిచిన వ్యక్తి ఎస్ఆర్ ప్రేమయ్య

### - మాజీ సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** మానవతావాది సమాజ సేవలో తనువును చాలించిన మహోన్నత వ్యక్తి ఎస్ఆర్ ప్రేమయ్య వర్ధంతి వేడుక కార్యక్రమాలు కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలో వారినివాసంలో కుటుంబ సభ్యులకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రజా ప్రతినిధులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి మాజీ సిడిసి చైర్మన్ బిసం చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ మానవత్వం అనే మాటకు అర్థం తెలిసేలా మనుషుల మధ్య ప్రేమ, ఆప్యాయత, కరుణలతో చిరునవ్వుతో ప్రజల మనస్సుల గెలిచిన వ్యక్తి ఎస్ఆర్ ప్రేమయ్య అని అన్నారు. అందరి జీవితాలు మెరుగుపడాలని ప్రోత్సహిస్తూ లక్ష్యాలను చేరుకునేలా జీవన స్థితిగతులు మార్చుకోవాలని అన్నారు. సమాజంలో ఒక్కరే అందరికీ సహాయం చేయలేరు.. కానీ సమాజంలో ఒకరికొకరం సహాయం చేసుకోవాలన్నారు. మానవతా దృక్పథంతో ప్రజలకు సేవ చేయడానికి ఎంతో గొప్ప మనసు ఉండాలని.. ఇతరుల జీవితాల్లో సంతోషాన్ని చూసే వ్యక్తికి నిజమైన ఆనందం సంతోషం సంతృప్తిని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ బిసం చెన్నకేశవరెడ్డి , కాంగ్రెస్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జె జే.యం మీషేక్ , సీనియర్ పత్రికేయులు అనిల్ కుమార్ , అడ్వకేట్ వార్డు సభ్యులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు ఏకతాటిపై నిలబడినప్పుడే ప్రగతి

### - ఆది జాంభవ మహరాజ్ యువజన సంఘం అధ్యక్షులు రాములు



**లింగాల, మేజర్ న్యూస్:** అణగారి పోతున్న మాదిగలు ఏకతాటిపై నిలబడినప్పుడే సమాజంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగగలరని ఆది జాంభవ మహారాజ్ యువజన సంఘం అధ్యక్షులు రాములు (కవిరాం మహరాజ్) అన్నారు. సోమవారం మండల పరిధి లోని కొత్తచెరువు తాండ గ్రామంలో మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో ఆది జాంభవ మహారాజ్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతకుముందు ఆది జాంభవ మహారాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న మాదిగ తెగల్లో ఎలాంటి మార్పు లేక అనేక రంగాలలో వెనుకబడి ఉన్నారని పేదరికంతో మగ్గుతున్నారని వాపోయారు. వెనకబాటుతనానికి చదువు కోకపోవడమే కారణమని మాదిగ కులస్తులు మూఢ విశ్వాసాలను వదిలి తమ పిల్లలను చదివించి మంచి భవిష్యత్తుకు పునాది వేయాలని కోరారు. సమస్యల పరిష్కారంకు మాదిగలు రాజకీయాలకతీతంగా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిరక్షరాస్యత వల్లనే మాదిగ కులస్తుల అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా చైతన్య వంతులు కావాలని ఇందు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అభివృద్ధికి అడ్డంకిగా మారిన సామాజిక రుగ్మతలు రూపు మాపడానికి యువత సన్నద్ధం కావాలని అన్నారు.అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న మాదిగలకు అండగా నిలిచి స్వధర్మం, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో చైతన్య పరచడానికి తమ సంఘం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఆది జాంభవ మహారాజ్ యువజన సంఘం గౌరవాధ్యక్షులుగా ఈశ్వరయ్య, అధ్యక్షులుగా రాములు( కవిరాం మహారాజ్), ఉపాధ్యక్షులుగా కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా సైదులు, కోశాధికారిగా శ్రీశైలం, సహాయ కార్యదర్శిగా సురేష్, కార్యవర్గ సభ్యులుగా రాములు, సైదులు, బాలకృష్ణ, శేఖర్, కుర్మయ్య మల్లయ్య ,మల్లేష్ , శివ,నరేష్, బంగారి, శశాంక్ ఈ కార్యక్రమంలో మాదిగ జాగృతి సంఘం నాయకులు కుల పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు సకాలంలో పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ సూచించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల తో కలిసి ఆమె స్వీకరించారు. ప్రజావాణిలో భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో ప్రాధాన్యతను బట్టి సత్వరమే కొన్నింటిని పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టరు గరిమా నరుల, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమానికి 30 అర్జీలు వచ్చినట్లు కలెక్టరేట్ ప్రజావాణి సిబ్బంది తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వాసవి మాత అమ్మవారి ఊరేగింపు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో వేలసిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు 19వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాసవి మాత తొమ్మిది రోజులు పూజలు అందుకొని వాసవి మాత అమ్మవారి శోభాయాత్ర అత్యంత వైభవంగా దండియా నృత్యాలు, బతుకమ్మ పాటలతో, భజనలతో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించుకుంటూ పట్టణ పూరవీధుల గుండా అంబేద్కర్ చౌక్,ఆజాద్ నగర్ చౌక్, గాంధీచౌక్,బ్రాహ్మణ వాడి మీదుగా అంగరంగ వైభవంగా శోభయాత్ర సాగింది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్త, కమిటీ అధ్యక్షుడు కట్టా సురేష్, స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నేతలు, ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం యువజన సంఘం సభ్యులు,యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి,మహిళలు, పురుషులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త మృతి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గూడూరు గ్రామంలో గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ మృతి చెందడంతో, సోమవారం మహేందర్ పార్థివ దేహానికి దేవరకద్ర నియోజక వర్గం ఎమ్మెల్యే జి ,మధుసూదన్ రెడ్డి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసి,వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లరి నరేందర్ రెడ్డి పల్లమర్రి నరేందర్ రెడ్డి మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మహమూద్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఖదీర్ మండల కాంగ్రెస్ నాయకులు గూడూర్ శేఖర్ ప్రతాప్ చాకలి అశోక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా దుర్గామాత శోభాయాత్ర



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల లోని మార్కెట్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. దుర్గా మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పాత బజార్లో అందంగా అలంకరించిన మండపంలో ప్రతిష్టించిన దుర్గామాతను ప్రతిరోజు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి సోమవారం సమీప చెరువులో నిమజ్జనం చేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారు ధరించిన చీరలను, ముక్కుపుడక తదితర వస్తువులతో పాటు లడ్డూ ను వేలం వేశారు. దుర్గామాత ప్రతిమను అందంగా అలంకరించిన ప్రత్యేక వాహనంలో పురవీధుల గుండా ఊరేగించారు. భక్తి పాటలకు అనుగుణంగా భక్తులూ నృత్యాలు చేస్తూ దుర్గామాత శోభాయాత్రను కన్నుల పండువగా నిర్వహించారు. అమ్మవారి శోభాయాత్రకు మహిళలు బొడ్డెమ్మలు, బతుకమ్మలు, యువకుల కోలాటాలు, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

## టీచర్ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులకు సన్మానం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామంలో దామోదర్ రెడ్డి ప్రాథమిక ప్రైవేటు పాఠశాలలో చదివిన మనిషా, వద్ది రాము అనే ఇద్దరు పూర్వ విద్యార్థులు టీచర్ ఉద్యోగ సాధించినందుకు పాఠశాల స్థాపకులు గ్రామస్తులు మెమొంట్ అందజేసి శాలువాతో సన్మానం చేశారు గ్రామంలో 27 ఏళ్ల క్రితం దామోదర్ రెడ్డి మెమోరియల్ స్కూల్ రామ్మూర్తి ప్రారంభించారు ఆ పాఠశాలలో చదివిన ఇద్దరు విద్యార్థులు ప్రభుత్వం ఈ మధ్య వేసిన డీఎస్సీలో ఇద్దరు ఉపాధ్యాయ ఉద్యోగాలను సాధించినారు దీంతో పూర్వ విద్యార్థులను పాఠశాల స్థాపకుడు రామ్మూర్తిని సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఖిల్లాగణపురం దివ్య నవ్య రైస్ మిల్లులో రేషన్ బియ్యం పట్టివేత

- గత కొంతకాలంగా గుట్టు చప్పుడు చప్పుడు కాకుండా కొనసాగుతున్న దందా...?
- ఏదేచ్ఛగా మహబూబ్ నగర్ వీరన్నపేట రేషన్ షాపు నుండి పిడిఎస్ బియ్యం తరలింపు..
- వనపర్తి సిసిఎస్ పోలీసుల రెక్కీలో పట్టుబడిన రేషన్ మాఫియా...
- రైస్ మిల్లు యజమాని. ఆమె భర్త. రేషన్ డీలర్ తోపాటు మరో ఇద్దరిపై కేసు నమదు







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ఖిల్లా గణపురమండల కేంద్రంలోని దివ్య నవ్య రైస్ మిల్లులో సోమవారం తెల్లవారుజామున వనపర్తి సిసిఎస్ పోలీసులు 19 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని ఐదుగురిపై కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా.. ఖిల్లా గణపురం మండలంలోని దివ్య నవ్య రైస్ మిల్లులో గత కొంతకాలంగా రేషన్ బియ్యం దందాను నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న వనపర్తి సిసిఎస్ పోలీసులు గత కొన్ని రోజులుగా రైస్ మిల్లు సమీపంలో కాపు కాసి రెక్కీ నిర్వహించి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వీరన్నపేట రేషన్ షాప్ నుండి అక్రమంగా మారుతి వ్యాన్ లో తరలిస్తున్న 19 క్వింటాళ్ల రేషన్ బియ్యం నీ సోమవారం తెల్లవారుజామున రైస్ మిల్లులో స్వాధీనం చేసుకొని ఖిల్లా గణపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. సోమవారం సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇవ్వడంతో సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ నందకిషోర్ టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణమూర్తి పట్టుబడిన రేషన్ బియ్యాన్ని పరీక్షించి రేషన్ బియ్యం అని నిర్ధారణకు వచ్చారు.. డిప్యూటీ తాసిల్దార్ నందకిషోర్ రైస్ మిల్లు యజమాని భాగ్యలక్ష్మి .ఆమె భర్త పోలాది లక్ష్మీనారాయణ ( రాజు) వీరన్న పేట రేషన్ షాప్ డీలర్ చంద్రశేఖర్. రేషన్ బియ్యం అక్రమంగా తరలించిన మహబూబ్నగర్ పట్టణానికి చెందిన అన్నదమ్ములు పుల్లూరి రాజు . వెంకటేష్ లపై కేసు నమోదు చేసినట్లు డిటి నందకిషోర్ ఖిల్లా గణపురం ఎస్సై తెలిపారు ఈ దాడుల్లో సిసిఎస్ సీఐ రావి పాల్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరెడ్డి పి సీ లు స్వామి సమరసింహారెడ్డి మురళి లు పాల్గొన్నారు

## బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి : నాబార్డ్ ఏజీఎం మనోహర్ రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** బ్యాంకుల ద్వారా అందిస్తున్న వివిధ రకాల సేవలు సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని నాబార్డ్ ఏజీఎం మనోహర్ రెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ సామాజిక భద్రత పథకాలైన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన లో అర్హులైన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు మోసాపూరిత ఫోన్ కాల్స్ వస్తే నమ్మవద్దని వివరించారు ఒకవేళ ఫోన్ కాల్స్ తో నష్టపోయి డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే 1930 కు కాల్ చేయాలని సూచించారు బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించుకోవాలని తెలిపారు లంచం ఇవ్వటం తీసుకోవడం చట్టరీత్యా నేరమని ఎవరైనా లంచం అడుగుతే ఇవ్వవద్దని తెలిపారు లంచం అడుగుతే వెంటనే పి ఐ బి పి ఐ కింద (సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కు) ఫిర్యాదు చేయాలని సూచించారు ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ బి సురేష్ రెడ్డి బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్ ఫీల్డ్ ఆఫీసర్ సంజీవరావు అఖిల్ క్యాషియర్ అరవింద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## దసరా పండుగ బహుమతుల ప్రధానం చేసిన 9వ వార్డు కౌన్సిలర్ యు.మహేష్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో 9వ వార్డు కౌన్సిలర్ యు.మహేష్ ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని ఆటలు, పాటలు,డ్యాన్స్ కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం తొమ్మిదవ వార్డులోని ప్రతి మహిళకు రెండు రవికలు, గాజులు, తమలపాకు,అరటిపండు,వక్కలు పంపిణీ చేశారు. యు.మహేష్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ జూనియర్, సీనియర్వాళ్లకు ఆటలు నిర్వహించారు. మొదటి బహుమతి 12,222 రూపా యలు, రెండవ బహుమతి 6,666 రూపాయలు నగదును అందజేశారు. కర్రెమ్మ గుడి, మైసమ్మగుడి దగ్గర నిర్వహించిన బతుకమ్మ ను ఆడిన బతుకమ్మను రంగురంగుల పువ్వులతో ప్రతిభతో కనబర్చిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. మహిళలకు డ్యాన్స్ ప్రోగ్రామ్ నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యు.మహేష్ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆయన తెలిపారు. దసరా పండుగ సందర్భంగా అందరూ కూడా సుఖశాంతులతో ఉండాలని వారు తెలిపారు. యూత్ చెడుదారులకు వెళ్లకుండా సమన్వయంతో క్రీడలు ఎంతో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. దసరా పండుగ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి,మహిళలను యువతను ఉత్తేజపరిచిన కౌన్సిలర్ యు.మహేష్ ను యూత్,పెద్దలు మహిళలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మహేష్ యూత్ సభ్యులు యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చేటప్పుడు జాగ్రత్త వహించాలి: జి. ఉత్తరయ్య




**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సవాయిగూడెం గ్రామంలో వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య మాట్లాడుతూ నిషేద భూములు మరియు లావుని పట్టా భూముల చట్టాల పై మరియు మోటార్ వెహికల్స్ చట్టాలపై అవగాహన కల్పించారు .తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలకు వాహనాలు ఇచ్చేటప్పుడు జాగ్రత్త వహించాలాని లేనిపక్షంలో వారి పై క్రిమినల్ కేసులు అయిన తర్వాత ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు కారు కావున బంగారు భవిష్యత్తును చేతులారా మనమే నాశనం చేసిన వాళ్ళం అవుతాము అని తెలియజేశారు. డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ వేక్ అప్ గురించి తెలియజేస్తూ అత్యాశకు పోయి తమ డబ్బులు పోగొట్టుకోకూడదని తెలియజేశారు. నేటి యువత ఆన్లైన్ గేమ్స్ కు బానిసలై తల్లిదండ్రుల వద్ద డబ్బులను తీసుకుని అనేక చెడు అలవాట్లకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి గ్రామ పెద్దలు లోకదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామకొండ అభివృద్ధికి కృషి చేద్దాం : భీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య

**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న నాయకులంతా కలిసికట్టుగా ఉండి మండల కేంద్రంలో వెలిసిన శ్రీరామకొండ దివ్య క్షేత్రం అభివృద్ధికి కృషి చేద్దామని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి దేవాలయ నిర్మాణ పనుల కోసం 10 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం 10 కోట్ల రూపాయలను రద్దు చేసిందని తెలియజేశారు. రద్దు చేసిన నిధులను వెంటనే కేటాయించి శ్రీ రామ కొండ నిర్మాణ పనులను చేపట్టడానికి మండలంలో ఉన్న నాయకులు కృషి చేయాలని ఆయన కోరారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బొయ్య కావలి సాయికుమార్ ఆదివారం రోజు మరణించడం జరిగింది. ఈ విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి దృష్టికి తీసుకుపోగా మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశించగా శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి రాజు మరియు కాంగ్రెస్ నాయకులు వాహిద్దిన్ఆధ్వర్యంలో 5000 వేల రూపాయలు మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు జె ఆశన్న. ట్రైలర్ అంజి, తోట రాఘవేంద్ర,సురేష్ మరియు మిత్రబృంద సభ్యులు మరియు కాలనీవాసులు,సంపత్ నాయుడు, కావళి రాము,బోయ బొక్కలయ్య తదితరులు పాల్గొన్నారు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామానికి చెందిన నందిపేట ఆంజనేయులు అనారోగ్యంతో నిన్న తేది ఆదివారం ఉదయం మరణించడం జరిగింది. ఈ విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించి దుఃఖంలో ఉన్న అట్టి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులను ఆదేశించడం జరిగింది. మృతుడి కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ మండగిరి చిన్న గోవిందు యాదవ్ మరియు గ్రామ కాంగ్రెస్ యువనాయకులు గొల్లవాళ పరుశురాముడు చేతుల మీదుగా 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి , మండల యువజన అధ్యక్షులు సురగౌని చిన్న గౌడు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న మండల ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి ఆశన్న , నాగసానిపల్లి గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ మండగిరి చిన్న గోవిందు యాదవ్ , మాజీ డైరెక్టర్ ఎం రాజశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొని మృతదేహానికి నివాళులర్పించడం జరిగింది.



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో 1 వ వార్డు లో మరణించిన సౌందర్య కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘా రెడ్డి హామీ ఇచ్చారు వనపర్తి పట్టణంలో 1వ వార్డుకు చెందిన సౌందర్య సోమవారం మృతి చెందింది స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ చుక్క రాజు వనపర్తి %మీూా% గౌరవ తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది కాంగ్రెస్ నాయకులు ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ రఘు యాదవ్ జి సురేష్ కిరణ్ శివకుమార్ నందిమల్ల శివ కళ్యాణ్ ఆర్ టి కిరణ్ నాగమ్మ పల్లి రాములు ఎస్ బాలు మోహన్ రాజ్ భాస్కర్ చింటూ మహేష్ అందరు కలిసి మరణించిన సౌందర్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో రాజనగరం 12వ వార్డులో మరణించిన లక్ష్మయ్య కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హామీ ఇచ్చారు వనపర్తి పట్టణంలో రాజనగరం 12 వ వార్డుకు చెందిన లక్ష్మయ్య ఆదివారం మరణించడం జరిగింది స్థానిక కాంగ్రెస్ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ , ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ముద్దాంగుల శీను యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అంబటి రమేష్ ముద్దాంగుల రమేష్ పసుపుల దస్తగిరి ముద్దాంగుల రాములు రక్త రాములు రామచంద్రయ్య అందరు కలిసి మరణించిన లక్ష్మయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్ సమన్వయంతో బాధితులకు అండగా ఉండలి - మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీని కలిసిన పోక్సో కోర్టు పిపి



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పోక్సో కోర్టుకు సంబంధించి ప్రభుత్వం నియమించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసచారి జిల్లా కోర్టు పబ్లిక్ ప్రసిక్యూటర్ గోపాల్ రెడ్డి తో కలిసి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఎస్పీ రావుల గిరిధర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా బాదితులకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్ సమన్వయంతో బాధితులకు అండగా ఉండి వారి తరుపున వాదనలు వినిపించి శిక్షల శాతం పెంచి బాధితులకు భరోసా కల్పించాలని ఎస్పీ అన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న, ఎస్ఐ వెంకట్ రెడ్డి



**చారకొండ, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తు ప్రజలు ప్రవర్తన ఉండాలని ఎస్ఐ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా వ్యక్తిగత వివరాలు ఓటీపీ, ఆధార్కార్డు, బ్యాంకు మాతా నెంబర్లు తదితర విషయాలు అడిగితే చెప్పొద్దని అన్నారు. రోడ్లపై ఆకతాయిలు ఎవరైనా వేదింపులకు పాల్పడిన, గ్రామాల్లో కొత్త వ్యక్తులు కనిపించిన 100కు లేదా పోలీన లకు సమాచారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు నాగయ్య ,తిరుమలరావు, కానిస్టేబుల్ ఏడుకొండల్ రెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి : తహసిల్దార్ శ్రీనివాస్




**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మండల కేంద్రంలో ప్రతిసోమవారం చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండలంలోని అన్నిగ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నవాబుపేట్ తహసిల్దార్ శ్రీనివాస్ కోరారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిన్న సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు.మండల కేంద్రంలో' ప్రజావాణి'ఏర్పడి నిన్నటితో మూడు సోమవారాలకు గాను మొత్తం13 ఫిర్యాదులు రాగా,3ఫిర్యాదులను పరిష్కరించామని మిగతా ఫిర్యాదులను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని. ఎంపీడీవో జయరాం నాయక్ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వెంకటేష్ జన్మదిన వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలోని రెండవ వార్డు దండు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు టప్ప వెంకటేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్డు పంపించేశారు. ఈ కార్యక్రమంలో దండు బిజెపి పార్టీ బూత్ అధ్యక్షుడు టప్ప మెకానిక్ అశోక్, ఏటీఎం తిమ్మయ్య, దండు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కురుమయ్య, జీపు రాము, ఎల్లప్ప, నరసింహ, చిత్రం రాము, నక్క అంజి, బోయ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పులే విగ్రహా ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చెయ్యాలి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్:** మహమ్మదాబాద్ మండల పరిధిలోని సోమవారం నాడు వరంగల్ జిల్లా దేశాయ్ పేట గ్రామంలో మహాత్మా జ్యోతి రావు పులే విగ్రహా ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని %దీజ% విద్యార్థి సంఘా జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ అధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ %వీూజ% లు మోహన్. వేణు. బీజేపి మండల అధ్యక్షుడు కృష్ణ బీసీ సంఘా రాష్ట్ర నాయకులు దోమ వెంకటయ్య. గుళ్ల శ్రీనివాస్. పత్తి గోపాల్. రాజకుమార్. కుడుముల రాజు. హరి ప్రసాద్. చందు. రాజు. రామకృష్ణ. దస్తగిరి.తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ పధసంచలన్లో నామాజీ స్పెషల్ అట్రాక్షన్



**నారాయణపేట మేజర్న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత వసంతాల సంబరాల సందర్భంగా నిర్వహించిన పద సంచలనంలో బిజెపి సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.66 ఏళ్ల వయస్సులోనూ నిత్యం యోగా చేస్తూ సంఘ్ నియమాలను పాటిస్తూ ఆదర్శంగా నిలిచారు.నేటికీ యువ కార్యకర్తగా పూర్తి గనవేష్ తో పద సంచలనంలో పాల్గొన్నారు.

## పేద వర్గాల అభ్యున్నతికై నిరంతరం కృషి చేసిన వ్యక్తి ఎస్ఆర్ ప్రేమయ్య



**కొత్తకోట మేజర్ న్యూస్ :** ఇటీవలే అకాల మరణం చెందిన ప్రేమయ్య సంస్మరణ సభ కార్యక్రమానికి రాచాల యుగేందర్ గౌడ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ధ్యానరత్న అవార్డు గ్రహీత ప్రేమయ్య మృతి బాధాకరమని, కడ్తాల్ మహేశ్వరం మహా పిరమిడ్ ట్రస్ట్ జీవితకాల సభ్యుడిగా ఉన్న ప్రేమయ్య గతంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి శ్రమశక్తి అవార్డును కూడా పొందాడని గుర్తు చేశారు. అయన బ్రతికినంత కాలం స్వేచ్ఛ,సమానత్వం కోసం పోరాటం చేశారని, చివరి శ్వాస వరకు ప్రజల మధ్య ఉంటూ, ప్రజాసేవకుడిగా గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తిగా కొనియాడారు. పేద వర్గాల అభ్యున్నతికై నిరంతరం కృషి చేసిన ప్రేమయ్య విగ్రహాన్ని అందరి సహకారంతో కొత్తకోటలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రేమయ్య కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయేజ్, మిషేక్, ప్రసాద్, మహేందర్ నాయుడు, బిఆర్ఎస్ నాయకులు సత్యం యాదవ్, ఉపాద్యాయ సంఘం నేత భక్తరాజ్ పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన పోతరాజు (45) అదృశ్యమైనట్లు భార్య వసంత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు పోతరాజు దసరా పండుగ రోజు ఉదయం 8 గంటల సమయంలో వనపర్తికి వెళ్లి వస్తా అని చెప్పి ఇంటి నుంచి వెళ్లి సాయంత్రం వరకు రాకపోవడంతో చుట్టుపక్కల ఇండ్లలో గ్రామంలో వెతికిన అగుపించకపోవడంతో భార్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దార్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## మాతృమూర్తికి నివాళులర్పించిన బిఆర్ఎస్ వార్డు ఇంచార్జ్ నారమన్ అయ్యన్న



**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 11వ వార్డులో సాలె శ్రీనివాసులు మాతృ మూర్తి అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ వార్డు ఇంచార్జ్ నారమన్ అయ్యన్న.. మాతృమూర్తి మృతదేహానికి కులమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనో ధైర్యం అందించారు. నివాళులర్పించిన వారిలో 11వార్డు ఇంచార్జి నారమ్మన్ అయ్యన్న, సిమెంట్ రాజు, చింటూ, నాగబాబు, మన్యం రెడ్డి, శంకర్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

## నూతన బేకిరిని ప్రారంభించిన యూనియన్ బ్యాంక్ మేనేజర్



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** మండలకేంద్రంలో నూతన రాజధాని బేకరిని సోమవారం యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజు ఫీల్డ్ ఆఫీసర్ సురేందర్‌లు ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో రాజధాని ప్రోప్రైటర్ విజయ్ మరియు మిత్రులు కాంతయ్య రాజేందర్ శంకర్ శివకుమార్ దత్తాత్రేయ రవి చందర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అప్పగింత



**గోపాలపేట మేజర్‌న్యూస్:** సిఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించిబాధితులకు అప్పగించి నట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు గోపాల్పేట మండల కేంద్రం చేసిన కొమారి యాదగిరి జూన్ నెలలో సెల్ఫోన్ పోగొట్టుకోగా ఫిర్యాదు మేరకు దరఖాస్తు చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు అదేవిధంగా ఏదుట్ల గ్రామానికి చెందిన సి రాజు సెప్టెంబర్ లో తన సెల్ ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పోయిన సెల్ ఫోన్లు గుర్తించి బాధితులకుఅప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## ముగ్గురు వ్యక్తులను డిమాండ్ చేసిన పోలీసులు

**అలంపూర్ మేజర్ న్యూస్:** మానపాడు మండల పరిధిలోని చిన్న పోతులపాడు గ్రామంలో ఈనెల 10వ తేదీన బజ్జీల బండి దగ్గర గొడవ పెట్టుకుని వేడి నూనె పోసిన వ్యక్తులను సోమవారం రోజు అలంపూర్ జూనియర్ మున్సిపల్ కోర్టు లో హాజరుపరచగా కోర్టు జడ్జి ముగ్గురు వ్యక్తులను చాకలి యుగంధర్ చాకలి అరుణమ్మ చాకలి సతీష్ లను రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ చంద్రకాంత్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా డిఎస్పి సత్యనారాయణ ఆదేశాల మేరకు ముగ్గురు వ్యక్తులను కోర్టులో హాజరు పరచడం జరిగిందని అన్నారు. జడ్జి ఆదేశాల మేరకు మహబూబ్నగర్ జైలుకు తరలించడం జరిగిందని ఎస్ఐ చంద్రకాంత్ తెలిపారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకోండి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండలం అజ్జకోల్లు గ్రామానికి చెందిన వాకిటి రవి %ం/శ్రీ% వాకిటి రాయుడు వయసు 35.సంవత్సరాలు భార్య రామేశ్వరి ఇద్దరూ ఆడ పిల్లలు ఉన్న నిరుపేద కుటుంబం రోజు కూలి పనులు చేసుకుంటేనే వారికి కడుపునిండేది లేదంటే పస్తులు ఉండే పరిస్థితి ఈ మధ్యకాలంలో వరి చేనుకు పురుగు మందులు పిచికారి చేసే సమయంలో మొఖానికి మాస్క్ పెట్టుకోకపోవడం ముక్కులోకి నోట్లోకి పురుగుల మందు వెళ్లడం ద్వారా ప్రమాదం జరిగింది. ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మెరగైన వైద్యం కోసం దాతలు ఆదుకోవాలనీ గ్రామస్తులు రాజకీయ నాయకులు మానవతావ వాదులు ఇతరులు ఆర్థిక సహకారం అందించాలని కుటుంబ సభ్యులు కోరుచున్నారు.

# హిందూ సంఘటితం తోనే దేశ రక్షణ

### - పేటలో వైభవంగా ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తల కవాతు - హారతులు పట్టి పూలు చల్లి స్వాగతించిన మహిళలు



**నారాయణపేట మేజర్ న్యూస్ :** హిందువుల సంఘటితం తోనే భారత దేశానికి రక్షణ అని ఆర్ ఎస్ ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ అన్నారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత వసంతాలు విజయదశమి సంబరాలు సోమవారం వైభవంగా జరిగాయి. సాయంత్రం పళ్ల హనుమాన్ మందిరం నుంచి వందలాది మంది ఆర్ ఎడ్ ఎస్ కార్యకర్తలు పూర్తి గణవేశ్ తో కవాతు ప్రారంభించి శివాజీ నగర్,సరాఫ్ బజార్,సెంటర్ చౌక్,మెయిన్ రోడ్,వీరసావర్కర్ చౌరస్తా సత్యనారాయణ చౌరస్తా గుండా శ్రీ ఫంక్షన్ హాల్ కు చేరుకుంది.కవాతు దారి పొడుగునా మహిళలు అడుగడుగునా హారతులు పట్టి పూల వర్షం కురిపించి అర్ ఎస్ ఎస్ కార్యకర్తలకు ఘన స్వాగతం భారత్ మాతకు,శ్రీ రామునికి జయజయ ధ్వానాలు పలికారు.అనంతరం శ్రీ ఫంక్షన్ హాల్ లో డాక్టర్ మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రాంత ప్రచారాక్ లింగం శ్రీధర్ జీ మాట్లాడుతు భారత దేశం నాట్ నుంచి నేటివరకు ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నదని అన్నారు.దేశరక్షన దేశ ప్రజల చేతిలోనే ఉందని అన్నారు.ఇరుగు పొరుగు దేశాల్లో హిందువులు రక్షణ లేక అల్లాడుతున్నారని అన్నారు.అందుకు తాజాగా బంగ్లాదేశ్ లో జరిగిన హిందువులపై ఆలయాలపై జరిగిన దాడులే నిదర్శనం అన్నారు.కానీ భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తర్ణంలో కొన్ని దేశాలకు ముఖ్యంగా దేశంలోని కొన్ని శక్తులకు కంటగింపుగా ఉందన్నారు.దాంతో అంతర్గత శత్రువులు బాహ్య శత్రువులకన్నా అపాయకారులని అన్నారు. ఆశక్తులు నాటి నుంచి నేటి వరకు అదే పోకడ పోతున్నాయని అన్నారు.ఆనాడే గురూజీ,డాక్టర్ బాలసాహెబ్ దేవరస్ గుర్తించి హిందువుల్లో సంఘటితం తీసుకు రావడానికి,దేశభక్తి పెంపొందించడానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ను స్థాపించారని తెలిపారు.ఆశాఖలు నేడు గ్రామగ్రామాన దేశ విదేశాలకు వ్యాప్తి చెందాయని అన్నారు.అయినప్పటికీ భారతదేశ వినాశనానికి అంతర్గత,బాహ్య శక్తులు కుట్రలు చేస్తూనే ఉన్నాయని అన్నారు.దేశ రక్షణ కోసం ఆకుట్రలను పటాపంచలు చేసేందుకు హిందువులు ఐక్యం సంఘటితం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ్ పెద్దలు,వివిధ పార్టీల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### - జ్యోతిరావు పూలే బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** వరంగల్ జిల్లా దేశాయిపేటలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జ్యోతిరావు పూలే బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ డిమాండ్ చేశారు. అడుగడుగుల బీసీలను అవమానపరుస్తూ, మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేస్తూ ఆత్మగౌరవంతో చెలగాటమాడుతున్నారని, ఈ దేశానికి విద్యను అందించిన మహనీయుడు బడుగు బలహీనవర్గాలు ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహాన్ని కూల్చిన దుండగులను అరెస్టు చేయాల్సిందిపోయి వారికి కొమ్ముకాస్తున్న స్థానిక ఏసీపి నందిరాం, సిఐ సుకూరు వెంకన్నలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారని వెంటనే దుండగులు అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని కూల్చడం యావత్ బీసీల పై దాడి చేసిందంతో సమానమని, ఎంతో అవమానకరమైన ఘటనని దుయ్యబట్టారు, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## లంబాడి బిడ్డల మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

### - లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ డిమాండ్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** గిరిజన లంబాడి బిడ్డల మరణానికి కారకులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవ రాంభాల్ నాయక్ తెలిపారు. సోమవారం ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట మండలం సూర్తి తాండాకు చెందిన నేనావత్ సక్రు నాయక్ కుమారులు సాయి నాయక్ 14, సాకేత్ నాయక్ 12లు శనివారము సాయంత్రము తమ చేను దగ్గర ఉన్న మేకలను ఇంటికి కొట్టుకొని వస్తామని వెళ్లిన కొద్దిసేపటికి ప్రమాదవశత్తు రోడ్డు పక్కన ఫోల్ట్రి ఫామ్ కోసం తీసిన ప్రమాదకరమైన గుంతలో పడి ఇద్దరు గిరిజన బిడ్డలు చనిపోవడం జరిగిందని తెలియజేశారు. డాంబర్ రోడ్డు పక్కన నిర్లక్ష్యంగా ప్రమాద వశత్తుగా ఉన్న గుంతను పూర్చమని వేముల గ్రామానికి చెందిన ఉంద్యాల దేవి రెడ్డి, ఉంద్యాల ఆనంద్ రెడ్డి, ఉంద్యాల రవీందర్ రెడ్డిలను ఎన్నిసార్లు హెచ్చరించినా పట్టించుకోలేదని గ్రామ ప్రజలు తెలిపారని ఆయన తెలిపారు. ఇట్టి సంఘటనపై గిరిజన లంబాడి కుటుంబానికి న్యాయం చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించి గిరిజన బిడ్డలు మరణానికి కారకులైన ఉంద్యాల దేవి రెడ్డి ఉంద్యాల ఆనంద్ రెడ్డి, ఉంద్యాల రవీందర్ రెడ్డి లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, 304/పార్ట్ 2 కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన గురించి ఆర్డీవోకి, డీఎస్పీకి, అడిషనల్ ఎస్పీకి వివరించి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. మరణించిన లంబాడి బిడ్డల కుటుంబానికి ఒక్కొక్కరికి 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి, వారి కుటుంబానికి ఇందిరమ్మ గృహము ఏర్పాటు చేయాలి, రాబోవు రోజుల్లో ఇలాంటి చర్యలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్య తీసుకోవాలి, లంబాడి బిడ్డలు మరణానికి కారకులైన దేవి రెడ్డి, ఆనంద్ రెడ్డి, రవీందర్ రెడ్డిలను కఠినంగా శిక్షించాలి. ఏలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనై పోలీసు శాఖ కేసును నేరుగారిచే ప్రయత్నం చేస్తే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మూడవత్ రాము నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాట్రావత్ రాజు నాయక్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి నాయక్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రామచందర్ నాయక్, అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీను నాయక్, దాక్య నాయక్ బిక్య నాయక్, జిల్లా నాయకులు సీతారాం నాయక్, లక్ష్మణ్ నాయక్,రవినాయక్, కే .లక్ష్మణ్ నాయక్, వి. రవి నాయక్, పవన్ నాయక్, శంకర్ నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీటి గుంటను తొలగించండి : ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన గ్రామ యువకులు




**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న ఓ పెద్ద మురుగనీటి గుంట ప్రజలను అనారోగ్యాలకు గురి చేయడమే కాకుండా చిన్నారులను సైతం బలి తీసుకుంటుందని.. ఆ మురుగునీటి గుంటను వెంటనే పూడ్చివేయాలని గ్రామానికి చెందిన కొందరు యువకులు సోమవారం రాజాపూర్ గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని వారు పేర్కొన్నారు. ఇదే మురుగునీటి గుంటలో ఓ పసి బాలుడు పడి మృతి చెందినా అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదన్నారు. గ్రామంలోని పలు సమస్యలను గ్రామ పంచాయితీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లినా... తాను పట్టించుకోలేదని.. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మురుగునీటి గుంటను పూడ్చివేసి ఆ ప్రాంతంలో మురుగునీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో అధికారులకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం అందజేసిన వారిలో మండల కేంద్రానికి చెందిన బుగ్గయ్య, మరాఠి రఘు, లింగం, నాగరాజు, నరసింహ, రమేష్, శేఖర్, వెంకీ తదితరులు ఉన్నారు.

## ముడా చైర్మన్‌గా ఎన్నికైన లక్ష్మణ్ యాదవ్‌కు అభినందనలు తెలిపిన జర్నలిస్టులు





**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** పాలమూ రు-రంగారెడ్డి ముద్దుబిడ్డ మృదుస్వభావి లక్ష్మణ్ యాదవ్ ముడా చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా పాలమూరు యాదవ జర్నలిస్టు సంఘం తరఫున శాలువా కప్పి పూల బొకేలతో అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కృష్ణ సూర్య న్యూస్ పేపర్ ఫోటోగ్రాఫర్ టీఎస్ న్యూస్ గోకులం వెంకటేష్ డిడి న్యూస్ ఛానల్ రిపోర్టర్ గోకులం రవికుమార్ మెట్రో న్యూస్ బ్యూరో వెంకటయ్య ఈనాడు స్టాఫ్ చంద్రశేఖర్ మాజీ ఆంధ్రజ్యోతి మేనేజర్ యాదయ్య, పలు చానల్లో ఫోటోగ్రాఫర్లు రిపోర్టర్లు పాల్గొన్నారు

## కలెక్టరేట్‌లో రైతు ఆత్మహత్య యత్నం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అయిజ మండల గూడదొడ్డి గ్రామానికి చెందిన పరుశురాముడు అనే రైతు పురుగు మందు సేవించి ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడ్డారు. తన పేరు మీద ఉన్న భూమిని వేరే వారి పేరు మీద చేశారని, తమకు న్యాయం చేయాలంటూ ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. అక్కడే ఉన్న పోలీసులు గ్రహించి పరిస్థితి అదుపు చేసి అతనిని ఆసుపత్రికి తరలించారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళ్తే.. అయిజ మండలం గుడిదొడ్డి గ్రామం యాపదిన్నె శివారులో భూమి సర్వే నెం.321లో 5 ఎకరాలు పట్టా భూమి వడ్డెర సవారన్న పేరిట ఉన్నది. అయితే ఈ భూమిని అక్రమముగా పొలం చుట్టూ ఉన్న వ్యక్తులు అక్రమించుకొని స్వాధీనం చేసుకున్నారు. మా భూమి మాకు ఇప్పించాలని ఎన్నోసార్లు అధికారులకు దరఖాస్తు చేసినా ఎవరూ పట్టించకోవడం లేదని రైతు వాపోయారు. ఈ విషయమై పలుమార్లు తహశీల్దార్ కు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పరుశురాముడు వాపోయారు. కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించినట్లు ఆయన పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని రైతు కోరారు.

## డీఎస్సి అభ్యర్థులకు నేడు పోస్టింగ్

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** డిఎస్సి 2024 అక్టోబర్ 9 న అపాయింట్మెంట్ ఆర్డర్లు అందుకున్న అభ్యర్థులందరూ నేడు ఉదయం 9 గంటల నుండి జిల్లా అధికారుల సమీకృత సముదాయ భవనం నందు పోస్టింగ్స్ కొరకు నిర్వహించబడు కౌన్సిలింగ్ కి హాజరు కావాలని డిఈఓ రవీందర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమతోపాటు అపాయింట్మెంట్ ఆర్డర్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, హాల్ టికెట్ తో హాజరవ్వాలన్నారు. కౌన్సిలింగ్ హాల్లోకి కేవలం అభ్యర్థులని మాత్రమే అనుమతిస్తామని తెలిపారు.

## 15న అరుణాచలంకు ప్రత్యేక బస్సు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఈనెల 17న ఆశ్వియుజ పౌర్ణమి పురస్కరించుకొని నాగర్ కర్నూల్ నుండి అరుణాచలంకు ప్రత్యేక బస్సు ఈ నెల 15 మంగళవారం రోజు రాత్రి 9 గంటలకు నాగర్ కర్నూల్ నుండి వెళ్లనున్నట్లు డిపో మేనేజర్ ఏ.యాదయ్య తెలిపారు. నాగర్ కర్నూల్ నుండి బయలుదేరి కాణిపాకం మహాగణపతి దేవాలయం, గోల్డెన్ టెంపుల్ దర్శనం,అనంతరం అరుణాచలం చేరుకుంటుందని తెలిపారు.పౌర్ణమి రోజు అరుణాచలం గిరి ప్రదర్శన అనంతరం తిరిగి నాగర్ కర్నూల్ కు ఈనెల 17న సాయంత్రం నాలుగు గంటలకు అరుణాచలం నుండి బస్సు బయలుదేరుతుంది అని తెలిపారు.బస్సు టికెట్ రాను ఫోను కలిపి పెద్దలకు 3600 పిల్లలకు 2400 నిర్ణయించినట్లు తెలిపారు.భక్తులు ప్రయాణికులు మరిన్ని వివరాలకు 9490411590, 7382827638 నెంబర్లలో ఆర్టీసీ సిబ్బందిని సంప్రదించాలన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### - ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే






**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రణించాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో 68 వ ఎస్ జి ఎఫ్ అండర్ 14 రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల వల్ల మానసికంగా శారీరకంగా దృఢత్వాన్ని పెంచుతుందన్నారు. ప్రతి ఒక్కరు క్రీడలను మంచి నైపుణ్యత ను సాధించాలి నేడు జరగబోయే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో పాల్గొని క్రీడలను మంచిగా ప్రదర్శించాలని కోరారు. ప్రతి ఒక క్రీడాకారులు గెలుపు ఓటమి సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి జి. వేణుగోపాల, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, కౌన్సిలర్ మురళి, రిజ్వాన్ సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, నాయకులు గోవిందు, సతీష్, ఉరుకుందు, కురుమన్న, లక్ష్మన్న , ధర్మ నాయుడు, కిరణ్, రాజు, పూడూరు చిన్నయ్య, క్రీడాకారులు క్రీడాకారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన మెడికల్ ఆఫీసర్ డా. సౌజన్యలత

### - ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితమైన, సాధారణ ప్రసవాలు

### - జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జయచంద్ర మోహన్



**కొత్తకోట మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితమైన సాధారణ ప్రసవాలు జరుగుతాయని, పెద ప్రజలు అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులతో పాటు ఆరోగ్యం పాడు చేసుకోవద్దని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్ అన్నారు. కమాలొద్దీన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ అయిన డా. సౌజన్యలత గర్భిణీ అయిన తను స్వయంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్తకోటలో చేరి సోమవారం పండంటి బిడ్డను జన్మనిచ్చినట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిడ్డకు జన్మనిచ్చిన డా. సౌజన్యలత ఒక రోల్ మోడల్ గా నిలిచిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొనియాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్తకోట చేరుకొని తల్లి బిడ్డలను పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అవసరం ఉన్న లేకున్నా సీజేరియన్ అని ఇతరత్రా కారణాలు చూపించి డబ్బులు వసూలు చేస్తారని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా సురక్షితమైన పద్ధతిలో సాధారణ ప్రసవాలు జరిపిస్తారని ఆయన వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది ఉండటం వల్ల సాధారణ ప్రసవాలు చేయించడానికి ప్రాధాన్యత ఇస్తారు కాబట్టి ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగే విధంగా చూడాలని సూచించారు.

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి: డీఎస్పీ




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సోమవారం డిఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎన్ లింగయ్య ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 05 మంది బాధితులు డిఎస్పీ గారిని కలిసి సమస్యలను తెలిపి అర్జీలు ఇవ్వడం జరిగింది. వారి సమస్యలను విన్న డీఎస్పీ సంబంధిత సిఐ, ఎస్ఐ పోలీసు అధికారులకు ప్రత్యక్షంగా ఫోన్ లో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు ముందస్తుగా బాధితుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించినచో చాలా వరకు జరగబోయే నేరాలను అరికట్టేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు, బాధితులకు అండగా ఉండి న్యాయ సహాయం అందించడానికి పోలీస్ స్టేషన్ సిబ్బంది కృషి చేయాలన్నారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు, బాధితుల ఫిర్యాదు మేరకు చేపడుతున్నా దర్యాప్తు పూర్వాపరాలను బాధితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు సైబర్ నేరాలకు కంప్లైంట్ చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుంచుకోవాలని అన్నారు.

## రెండు లక్షల ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే



**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలి మండలం పరిధిలో తుమ్మెళ్ళ గ్రామానికి చెందిన వర్షిని ఆపరేషన్ కొరకు సోమవారం రోజు ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు రెండు లక్షల రూపాయల ఎల్ఓసిని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపరేషన్ కొరకు అందించిన ఎమ్మెల్యే విజయులకు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పరుశరాముడు అనిల్ కుమార్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456